# ముందుమాట (మొదటి ప్రచురణ)

ముందు పేజీల్లో ప్రవక్త ముహమ్మద్(స) జీవిత చరిత్రలోని వివిధ కోణాలకు సంబంధించిన కొన్ని ప్రసంగాలు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలోని ఇస్లామిక్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ కోరికపై 1925 అక్టోబర్, నవంబర్ నెలల్లో ఈ ప్రసంగాలు చేయడం జరిగింది. కొన్ని సంవత్సరాలుగా ఒక అమెరికన్ క్రైస్తవుని సహాయసహకారాల ద్వారా మద్రాస్ లోని యూనివర్సిటీ విద్యార్థుల ముందు క్రైస్తవ పండితులు ఏసుక్రీస్తు జీవిత చరిత్రపై ప్రసంగాలు చేస్తూ ఉండటం జరిగేది. ఈ ప్రసంగాలు ప్రతి సంవత్సరం జరిగేవి. శ్రోతలు వీటిని చాలా భక్తిశ్రద్ధలతో వినటం జరిగేది. అది గమనించిన ముస్లిమ్ విద్యావంతులకు, ఇక్కడి ఇంగ్లీషు మీడియమ్ ముస్లిమ్ విద్యార్థుల కోసం కూడా ఇటువంటి ప్రయత్నం చేస్తే బాగుంటుందనే ఆలోచన వచ్చింది. అంటే ప్రతిసంవత్సరం ఒక ముస్లిమ్ పండితుడిని రప్పించి, అతని సేవలు తీసుకుందామని, అతడు ఇస్లామ్ మరియు ప్రవక్త ముహమ్మద్(స) పై విద్యార్థుల ముందు ఇంగ్లీషులో ప్రసంగాలు చేస్తే బాగుంటుందని భావించారు.

అదృష్టవశాత్తు ఈ మహాకార్యానికి మద్రాస్ లోని ఒక మహా వ్యక్తి సేఠ్ ఎమ్ జమాల్ ముహమ్మద్ సాహిబ్ ధనసహాయ సహకారాల బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇతను అనేక ముస్లిమ్ స్కూళ్ళకూ, మదర్సాలకు ధనసహాయం చేస్తూ ఉన్నారు. భవిష్యత్తులో కూడా చేస్తూ ఉండాలని ఆశిస్తున్నాము. ఈ ఖత్బాతె ఇస్లామీయహ్ మద్రాస్ పరంపర యూరప్ లోని ప్రఖ్యాత ఖుత్బాల పరంపరలా లాభదాయకమైనవిగా, ప్రముఖమైనవిగా పేరుపొందుతాయి.

ఈ మహా పవిత్రకార్యానికి నాలాంటి నిమిత్తమాత్రున్ని ఎన్నుకోవడం జరిగింది. దీన్ని నేను నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈవిధంగా ఈ మహాపవిత్ర పరంపరలో మొదటి ముత్యాన్ని అయ్యాను. ఈ ప్రసంగాలు మద్రాస్ లోని లాలీహాల్ లో ప్రతివారం ఒకసారి లేదా రెండుసార్లు, మగ్రిబ్ సలాహ్ తరువాత ఇవ్వడం

https://teluguislam.net

జరిగేది. ఈ 8 ప్రసంగాలు 1925 అక్టోబర్ మొదటివారంలో ప్రారంభమై 1925 నవంబర్ చివరి వారంలో ముగిసాయి. అలాగే ఈ ఎనిమిది ప్రసంగాల కోసం అన్ని విధాలా నిర్వహణా, ప్రకటన, వాటి ఇంగ్లీషు అనువాదం మొదలైన బాధ్యతలు నిర్వర్తించిన హమీద్ హసన్ గారికి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. అదే విధంగా నా పొడిపొడి మాటల ప్రసంగం వినటంలో రెండు లేక మూడు గంటలు ఓర్పు సహనాలతో విన్న మద్రాస్ ముస్లిములకు నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా ఉర్దూ భాష సరిగా అర్థం కాక పోయినప్పటికీ సభల్లో పాల్గొని సత్యాన్వేషణకు ప్రయత్నించిన ముస్లిమేతర సోదరులకు నేను కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. అదేవిధంగా ప్రతివారం ప్రసంగాల సారాంశాన్ని తమ పత్రికల్లో ప్రచురించిన హిందూ, డైలీ ఎక్స్ ప్రెస్, దినపత్రికలకూ కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. చివరిగా ఈ ప్రసంగాలను కాగితాల రూపంలో పాఠకుల ముందు ఉంచిన వారి ఈ ప్రయత్నాన్ని స్వీకరించమని, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అత్యధిక పుణ్యాన్ని ప్రసాదించమని దైవాన్ని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

కారుణ్య అభ్యర్థి

సయ్యిద్ సులైమాన్ నద్వీ

దీస్నా, బీహార్ .